సాక్షి అనంతపురం

శుక్రవారం । 7 । ఏప్రిల్ । 2023



టన్ను చీనీ రూ.28 వేలు

అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం టన్ను చీనీకాయలు గరిష్టంగా రూ.28 వేల ప్రకారం అమ్మకాలు జరిగాయి.



కిలో టమాట రూ.7.50

కక్కలపల్లి మండీలో గురువారం కిలో టమాట గరిష్టంగా రూ.7.50, కనిష్టంగా రూ.3, సరాసరిన రూ.5 ప్రకారం అమ్మకాలు జరిగినట్లు అధికారులు తెలిపారు.

గరిష్టం/కనిష్టం

41.2°/22.8°

జిల్లా అంతటా గురువారం ఉష్ణోగ్రతలు స్థిరంగా నమోదయ్యాయి. భానుడి భగభగలతో ఎండ తీవ్రత పెరిగింది. గాలి వేగం తగ్గడంతో ఉక్కపోత కొనసాగుతోంది. గంటకు 6 నుంచి 10 కిలోమీటర్ల వేగంతో ఆగ్నేయం దిశగా గాలి వీచింది.



న్యూస్‌రీల్

నెట్టికంటుడి సేవలో జస్టిస్ గంగారావు



జస్టిస్ గంగారావుకు తీర్థప్రసాదాలు అందజేస్తున్న అర్చకులు

గుంతకల్లు రూరల్: రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ ఎం.గంగారావు గురువారం ఉదయం కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు వేద మంత్రోచ్ఛారణలతో పూర్ణ కుంభ స్వాగతం పలికారు. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలతో పాటు శేష వస్త్రాలు, స్వామివారి చిత్రపటం అందజేశారు. గుంతకల్లు జేఎఫ్‌సీఎం కోర్టు సూపరింటెండెంట్ రామాంజనేయులు, తహసీల్దార్ రాము తదితరులు ఉన్నారు.

ఏపీఐఐసీ జోనల్ మేనేజర్‌గా వరప్రసాద్‌రావు

అనంతపురం టౌన్: ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక అభివృద్ధి సంస్థ (ఏపీఐఐసీ) జోనల్ మేనేజర్ (జెడ్‌ఎం)గా వరప్రసాద్‌రావు గురువారం బాధ్యతలు చేపట్టారు. రెవెన్యూ విభాగంలో తహసీల్దారుగా పనిచేసిన వరప్రసాద్‌రావుకు ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి కల్పించింది. కొంతకాలంగా ఏపీఐఐసీ అనంతపురం జిల్లాకు రెగ్యులర్ జోనల్ మేనేజర్ లేకపోవడంతో శ్రీ సత్యసాయి జిల్లా జెడ్‌ఎం మురళీమోహన్‌కు ఇన్‌చార్జ్ బాధ్యతలు ఇచ్చారు. ఈ క్రమంలోనే రెగ్యులర్ జెడ్‌ఎంగా వరప్రసాద్‌రావును నియమిస్తూ ఆ సంస్థ ఎండీ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

11 నుంచి అంగన్‌వాడీ ఇంటర్వ్యూలు

అనంతపురం సెంట్రల్: అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 11 నుంచి ఇంటర్వ్యూలు నిర్వహించాలని కలెక్టర్ నాగలక్ష్మి నిర్ణయించారు. కళ్యాణదుర్గం, కణేకల్లు, కంబదూరు, రాయదుర్గం ప్రాజెక్టులకు సంబంధించి ఈనెల 11న కళ్యాణదుర్గం ఆర్డీఓ కార్యాలయంలో, గుత్తి, ఉరవకొండ, తాడిపత్రి ప్రాజెక్టులకు 12న గుంతకల్లు ఆర్డీఓ కార్యాలయం, అనంతపురం అర్బన్, కూడేరు, శింగనమల, తాడిపత్రి ప్రాజెక్టులకు సంబంధించి 13న అనంతపురం ఆర్డీఓ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఐసీడీఎస్ అధికారులు తెలిపారు. జిల్లాలో ఖాళీగా ఉన్న 8 అంగన్‌వాడీ వర్కర్ పోస్టులకు 48 మంది, 2 మినీ అంగన్‌వాడీ పోస్టులకు ఆరుగురు, 51 హెల్పర్ పోస్టులకు 136 మంది దరఖాస్తు చేసుకున్నారు.

త్వరలో రాయితీ సొమ్ము జమ

- పరిశ్రమల శాఖ జీఎం నాగరాజరావు

అనంతపురం టౌన్: 'జగనన్న బడుగు వికాసం' పథకంలో భాగంగా యూనిట్లు ఏర్పాటు చేసుకున్న లబ్ధిదారులకు రాయితీ సొమ్మును త్వరలో జమ చేయనున్నట్లు పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నాగరాజరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2022–23 ఆర్థిక సంవత్సరంలో జగనన్న బడుగు వికాసం పథకానికి ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు. దాదాపు 150కి పైగా దరఖాస్తులు రాగా వాటిలో 103 అర్హత సాధించినట్లు పేర్కొన్నారు. ఆయా లబ్ధిదారులను పథకంలో భాగస్వాములను చేయగా, ఈ ఏడాదిలో వారికి ఆసక్తి ఉన్న రంగాల్లో యూనిట్లను నెలకొల్పినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాల్లో భాగంగా రూ.6.20 కోట్ల మేర రాయితీ కోసం నివేదికలను ప్రభుత్వానికి పంపామన్నారు. త్వరలో లబ్ధిదారుల ఖాతాల్లో సొమ్ము జమ చేస్తామన్నారు. ఇక.. 2020–23 పారిశ్రామిక పాలసీని రాష్ట్ర ప్రభుత్వం మరోసారి పొడిగించిందని, మరో రెండు మూడు రోజుల్లో పూర్తిస్థాయిలో విధి విధానాలు పరిశ్రమల శాఖ పోర్టల్‌లో ఉంచనున్నట్లు తెలిపారు. పరిశీలించవచ్చని సూచించారు.

సంగమేశ్వరా.. శరణు





శివపార్వతుల ఉత్సవ విగ్రహాలు, వేలాదిమంది భక్తుల నడుమ సాగుతున్న సంగమేశ్వరుడి రథోత్సవం

కూడేరు: దక్షిణ భారతదేశంలోనే ప్రఖ్యాతిగాంచిన శైవ క్షేత్రాల్లో ఒకటైన కూడేరులోని శివపార్వతుల స్వయంభు జోడు లింగాల సంగమేశ్వరుడి రథోత్సవం గురువారం కనులపండువగా సాగింది. జిల్లా నలుమూలల నుంచే కాక కర్ణాటక రాష్ట్రం నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. వేదపండితులు ఉదయం రథం ముందు మృత్యుంజయ, నవగ్రహ, గణపతి హోమాలు నిర్వహించారు. 9.45కి శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను రథం చుట్టూ ప్రదక్షిణ చేయించి మడుగు తేరు కార్యక్రమాన్ని చేపట్టారు. వేలాదిగా తరలి వచ్చిన భక్తుల నడుమ సాయంత్రం రథోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. శంభో శంకర హర హర మహదేవ స్మరణ మార్మోగిపోయింది. భక్తుల మధ్య తోపులాట చోటు చేసుకోకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బి.బాబు, ఎస్‌ఐ సత్యనారాయణ, ఆలయ జీర్ణోద్ధరణ, సేవా కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా నూతన కలెక్టర్‌గా గౌతమి

- విజయనగరం కలెక్టర్‌గా నాగలక్ష్మి బదిలీ



ఎం గౌతమి

అనంతపురం: జిల్లా నూతన కలెక్టర్‌గా ఎం.గౌతమి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడ పని చేస్తున్న కలెక్టర్ నాగలక్ష్మిని విజయనగరం జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేశారు. 2021 జూన్ 11న కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన నాగలక్ష్మి జిల్లా ప్రగతికి విశేష కృషి చేశారు. 2014 బ్యాచ్ ఐఏఎస్‌కు చెందిన గౌతమి టీటీడీ డిప్యూటీ ఈఓగా, కడప జాయింట్ కలెక్టర్‌గా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తించారు. ప్రస్తుతం ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ (శ్రీ సిటీ) సీఈఓగా పనిచేస్తున్న ఆమెను జిల్లా కలెక్టర్‌గా ప్రభుత్వం బదిలీ చేసింది. త్వరలో ఆమె జిల్లా 102వ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు.

'బీఎడ్'లో మిగిలిన సీట్లకు 10న స్పాట్ అడ్మిషన్లు

అనంతపురం సిటీ: ఎస్కేయూలో బీఎడ్ కోర్సుల్లో మిగిలిపోయిన సీట్లను స్పాట్ అడ్మిషన్ల ద్వారా భర్తీ చేయనున్నట్లు ప్రవేశ సంచాలకుడు ఆచార్య నరసింహన్ గురువారం తెలిపారు. ఏపీ ఎడ్‌సెట్ పరీక్షలో అర్హత సాధించి, ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఈ నెల 10న ఉదయం 10 గంటలకు విశ్వవిద్యాలయంలోని అడ్మిషన్స్ డైరెక్టర్ కార్యాలయంలో హాజరు కావాలని సూచించారు. ఫీజును అదే రోజు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. పూర్తి వివరాలకు వెబ్‌సైట్ www.skuniversity.ac.inలో చూడాలన్నారు.

టైపిస్ట్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

అనంతపురం సిటీ: అనంతపురంలోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థలో టైపిస్ట్/అసిస్టెంట్(షెడ్యూల్డ్ క్యాస్ట్ మహిళకు రిజర్వ్) పోస్టు ఒకటి ఖాళీ ఉందని జిల్లా జడ్జి జి.శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత, ఆసక్తి కలిగిన వారు మే 4వ తేదీ సాయంత్రం 5గంటల్లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు ఫాం జిల్లా కోర్టు వెబ్‌సైట్: https://district.ecourts.gov.in/anantapur నుంచి డౌన్‌లోడ్ చేసుకొని చైర్మన్, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, డిస్ట్రిక్ట్ కోర్టు కాంపౌండ్, అనంతపురం చిరునామాకు పంపాలని పేర్కొన్నారు. గడువు తరువాత వచ్చే దరఖాస్తులను పరిశీలించేది లేదని స్పష్టం చేశారు.

ప్రశాంతంగా హిందీ పరీక్ష

రాప్తాడురూరల్: పదోతరగతి పరీక్షల్లో భాగంగా గురువారం హిందీ పరీక్ష జిల్లాలో ప్రశాంతంగా జరిగింది. మొత్తం 139 కేంద్రాల్లో నిర్వహించిన పరీక్షకు 29,848 మంది విద్యార్థులకు గాను 29,517 మంది హాజరయ్యారు. కలెక్టర్ నాగలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.సాయిరామ్, ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ గోవిందు నాయక్ వివిధ కేంద్రాలను తనిఖీ చేశారు.

కిట్టు.. అదిరేట్టు

కూలీనాలీ చేసుకుంటూ జీవనం సాగించే తల్లిదండ్రులు తమ పిల్లలను బడులకు పంపాలంటే ఆర్థిక ఇబ్బందులతో గతంలో వెనుకడుగు వేసేవారు. ఒకవేళ పంపినా ఆ తర్వాత నోట్ పుస్తకాలు, ఇతర సామగ్రి కొనుగోలుకు అరకొర ఖర్చు కూడా భరించలేక చాలామంది డ్రాపౌట్స్‌గా మారేవారు. అయితే, వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. విద్యార్థులకు పుస్తకాలే కాదు... జగనన్న విద్యాకానుక రూపంలో రూ. 1,650 విలువైన సామగ్రి ఉచితంగా అందిస్తున్నారు. ఇప్పటికే మూడేళ్లు కిట్లు అందజేసిన ప్రభుత్వం.. నాలుగో సారి ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తోంది.

పేద విద్యార్థులకు జగన్ మామయ్య సాయం

- 1–10 తరగతుల విద్యార్థులకు 'జగనన్న విద్యా కానుక' కిట్లు
- ఉచితంగా రూ. 1,650 విలువైన సామగ్రి
- వరుసగా నాలుగో ఏడాది ఇచ్చేందుకు ఏర్పాట్లు
- జిల్లాలో 2,22,212 మంది విద్యార్థుల కోసం రూ. 36.66 కోట్ల ఖర్చు



జగనన్న విద్యా కిట్లతో స్కూల్‌కు వెళ్తున్న విద్యార్థులు

మూడేళ్లలో జగనన్న విద్యా కానుకకు ఖర్చు ఇలా...

సంవత్సరం	విద్యార్థుల సంఖ్య	ఖర్చు (రూ. కోట్లలో)
2020-21	2,38,156	30.96
2021-22	2,12,540	35.06
2022-23	2,18,350	36.02
2023-24	2,22,212	36.66

రాప్తాడురూరల్: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రభుత్వ విద్యకు ఎనలేని ప్రాధాన్యత ఇచ్చారు. నాడు–నేడు కార్యక్రమంతో ప్రతి ప్రభుత్వ పాఠశాలకు లక్షలాది రూపాయలు వెచ్చించి మౌలిక వసతులు కల్పించారు. కొత్త భవనాలు, మరుగుదొడ్లు, తరగతి గదులు, పెయింటింగ్, ఫర్నీచర్ ఇలా ఒకసారి పరిశీలిస్తే కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా కనిపిస్తున్నాయి. తల్లిదండ్రులకు పైసా భారం పడకుండా 9 రకాల వస్తువులతో కూడిన 'జగనన్న విద్యా కానుక' కిట్లను 1–10 తరగతుల విద్యార్థులకు అందజేస్తున్నారు. పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, వర్క్ బుక్స్, ఆక్స్‌ఫర్డ్, పిక్టోరియల్ డిక్షనరీలు, బ్యాగు, మూడు జతల యూనిఫాం, షూ, బెల్ట్ కిట్‌లో ఉంటాయి. ఇప్పటికే మూడేళ్ల కిట్లను ఇచ్చారు. 2023–24 విద్యా సంవత్సరానికి సంబంధించి నాల్గో విడత కిట్లను అందజేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో 1–10 తరగతుల విద్యార్థులు 2,22,212 మంది ఉన్నారు. వీరికోసం రూ. 36.66 కోట్లు ఖర్చు చేసి కిట్లు అందజేస్తున్నారు.

కార్పొరేట్ విద్యార్థుల్లా.. ప్రభుత్వ విద్యార్థులు

కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులు ఎలాగైతే యూనిఫాం, షూ, బెల్ట్ ధరించి వెళతారో మూడేళ్లుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అదే తరహాలో వారికి ఏమాత్రం తీసిపోని విధంగా పాఠశాలలకు వెళ్తున్నారు. డ్రెస్ కోడ్‌తో పాటు ప్రతి విద్యార్థీ షూ వేసుకుంటున్నారు.

ఈసారి యూ'న్యూ'ఫాం

విద్యార్థుల యూనిఫాం ఈసారి రంగు మారింది. గతంలో బాలికలకు పింక్, బ్లూ కాంబినేషన్, బాలురకు లైట్ స్కై, థిక్ బ్లూ కాంబినేషన్‌లో యూనిఫాం ఇచ్చేవారు. గతంలో ప్లెయిన్‌లో ఉండే యూనిఫాం ఈసారి బాలికలకు మాత్రం చెక్స్ కలిగినవి ఇస్తున్నారు. బ్యాగులు గతంలో ముందువైపు స్కై బ్లూ, వెనుక వైపు నేవీబ్లూ కలరు ఉండేది. ఈసారి యూనిఫాం, బ్యాగులు రంగులు మారాయి.

దేశంలో ఎక్కడా లేదు



ప్రభుత్వ పాఠశాలల పిల్లల యూనిఫాం, షూ క్వాలిటీని ఒక ముఖ్యమంత్రి స్వయంగా పరిశీలించి ఇవ్వడం అనేది దేశంలో ఎక్కడా లేదు. కార్పొరేట్ తరహా డ్రెస్‌కోడ్‌తో తమ పిల్లలు పాఠశాలలకు వెళ్తున్నారనే ఆనందం తల్లిదండ్రుల్లో ఉంది. జగనన్న విద్యా కిట్లు చాలా నాణ్యతగా ఉంటున్నాయి. ప్రభుత్వం పిల్లల చదువు విషయంలో రాజీలేకుండా ఖర్చు చేస్తోంది.

– ఎం.సాయిరామ్, ఏపీఓ, సమగ్ర శిక్ష

వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు

- మంత్రి కేవీ ఉషశ్రీచరణ్



మాట్లాడుతున్న మంత్రి కేవీ ఉషశ్రీ చరణ్, చిత్రంలో కలెక్టర్ నాగలక్ష్మి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ

కళ్యాణదుర్గం: రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కుటుంబ డాక్టర్ (ఫ్యామిలీ డాక్టర్) కార్యక్రమాన్ని పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో ప్రారంభించగా.. కళ్యాణదుర్గం మండలం చాపిరి గ్రామంలో గురువారం కలెక్టర్ నాగలక్ష్మి, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మతో కలిసి మంత్రి ఉషశ్రీచరణ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కుటుంబ డాక్టర్ విధానం దేశానికే ఆదర్శమన్నారు. డాక్టర్ వైఎస్సార్ అడుగుజాడల్లో నడుస్తూ వైద్య రంగానికి సీఎం జగన్ పెద్దపీట వేస్తున్నారన్నారు. జిల్లాలో రూ.21.03 లక్షలతో 433 వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల కోసం 24/7 వైద్యుల్ని అందుబాటులో ఉంచామన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే రాష్ట్రం బాగుంటుందన్న నమ్మకంతో సీఎం జగన్ పనిచేస్తున్నారని చెప్పారు. ప్రతి ఇంట్లో తమకూ ఫ్యామిలీ డాక్టర్ ఉన్నారనే చెప్పుకునే రోజులు వచ్చాయన్నారు. కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా 14 రకాల పరీక్షలు చేస్తారన్నారు. 105 రకాల మందులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. మహిళల్లో వచ్చే క్యాన్సర్‌ను అరికట్టేందుకు స్క్రీనింగ్ సైతం చేస్తారన్నారు. నాడు– నేడు పథకం కింద పీహెచ్‌సీ, సీహెచ్‌సీ రూపురేఖలు మార్చామన్నారు. సిబ్బంది కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ డాక్టర్ వైఎస్సార్ చలువతో పుట్టిన 108 వాహనాలు, ఆరోగ్య శ్రీ పథకాలకు సీఎం జగన్ మరింత జీవం పోశారన్నారు. సీఎం జగనన్నకు మనమంతా రుణపడి ఉండాలన్నారు. అనంతరం 104 నూతన వాహనాన్ని వారు ప్రారంభించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ డీఎంహెచ్‌ఓ యుగంధర్, ఇన్‌చార్జ్ ఆర్డీఓ శంకరయ్య, ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ కిరణ్‌కుమార్, పీఓడీటీ సుజాత, సర్పంచు హనుమంతప్ప, ఎంపీపీ మారుతమ్మ, వైస్ ఎంపీపీ లక్ష్మీకాంతమ్మ, మున్సిపల్ వైస్ చైర్మన్ జయం ఫణి, మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ బిక్కి నాగలక్ష్మి, తదితరులున్నారు.

అవినీతికి కేరాఫ్ నువ్వు, నీ బాబే

- అమరావతిలో రూ.లక్షల కోట్ల స్కామ్ చేశారు
- డేటా చోరీ, స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణాల్లో పప్పుదే కీలకపాత్ర
- పయ్యావుల కేశవ్ ఓ పిట్టలదొర
- పేదలకు ఇంటిపట్టాలు ఇచ్చి మోసం చేసిన ఘనుడు
- మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి ధ్వజం



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి

ఉరవకొండ: అవినీతికి కేరాఫ్ అడ్రస్ నారా లోకేష్, ఆయన తండ్రి చంద్రబాబే అని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి విమర్శించారు. వార్డు మెంబర్‌గా కుడా గెలవలేని లోకేష్ అలియాస్ పప్పు దొడ్డిదారిలో ప్రజాప్రతినిధి అవతారమెత్తి టీడీపీ హయాంలో రూ. వేల కోట్లు దోచుకున్నాడని ధ్వజమెత్తారు. అవినీతిలో కూరుకుపోయిన నువ్వా మాకు నీతులు చెప్పేది అంటూ మండిపడ్డారు. గురువారం స్థానిక తొగటవీరకల్యాణ మండపంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. లోకేష్, పయ్యావుల కేశవ్ చేసిన విమర్శలను తిప్పికొట్టారు. టీడీపీ హయాంలో చంద్రబాబు, ఆయన తనయుడు లోకేష్ రూ. లక్షల కోట్ల మేర స్కాంలకు పాల్పడ్డారని ఆరోపించారు. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని డేటాస్కాం, స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణాల్లో రూ. వందల కోట్లు లోకేష్ కొట్టేశాడన్నారు. అమరావతిలో రైతుల నుంచి భూములు లాక్కుని రూ. లక్షల కోట్లు సంపాదించింది నిజం కాదా అని ప్రశ్నించారు. సీఎం వైఎస్ జగన్‌ని విమర్శించే నైతిక హక్కు నీకెక్కడిదని దుయ్యబట్టారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా రూ. లక్షల కోట్లు సంక్షేమ పథకాల ద్వారా పేదల ఖాతాల్లో వేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా పారదర్శకంగా పథకాలు అమలు చేస్తున్న ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు.

పయ్యావుల కేశవ్ ఓ పిట్టల దొర..

దొంగే దొంగ అన్న చందంగా ఉందని ఉరవకొండ ఎమ్మెల్యే కేశవ్ తీరు ఉందని విశ్వేశ్వర రెడ్డి విమర్శించారు. ఉరవకొండలో పేదలకు దొంగపట్టాలు ఇచ్చి వారిని మోసగించిన ఘనుడు అని దుయ్యబట్టారు. లత్తవరం, చోళసముద్రం, షేక్షానుపల్లి తదితర గ్రామాల్లో చెరువులకు నీటి విడుదల పేరుతో రైతుల మధ్య చిచ్చు పెట్టారన్నారు.గాలిమరల ఏర్పాటులో బ్రోకర్‌గా మారి పేద రైతుల భూములను కారుచౌకగా కొని రూ. లక్షల కోట్లు దోచుకున్నది నీవు కాదా అని ప్రశ్నించారు. హంద్రీనీవాను వైఎస్ రాజశేఖరరెడ్డి తెచ్చారని, ఆయన హయాంలోనే 90 శాతం పనులు పూర్తయ్యాయని గుర్తు చేశారు. టీడీపీ హయాంలో హంద్రీనీవాకు ఎంత ఖర్చుపెట్టారో చెప్పగలరా అంటూ ప్రశ్నించారు. నియోజకవర్గ అభివృద్ధి గురించి ఏరోజు పట్టించుకోని పిట్టలదొర కేశవ్ మా గురించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ప్రజలు మిమ్మల్ని శాశ్వతంగా చీకొట్టే రోజులు దగ్గర్లో ఉన్నాయని హెచ్చరించారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు సీపీ వీరన్న, పార్టీ రాష్ట్ర నాయకులు తేజోనాథ్, అశోక్, వెంకటరెడ్డి, ఎంబీసీ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేష్, విడపనకల్లు ఎంపీపీ పుష్పావతి, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ సుంకన్న, వైఎస్ ఎంపీపీ నరసింహులు, మాజీ ఎంపీపీ నరసింహులు పాల్గొన్నారు.



పున్నమి వెలుగులు..

చల్లని గాలులు..కిలకిలరావాలతో కనువిందు చేసే పక్షులు.. ఆహ్లాదకర వాతావరణం ..అల్లంత దూరాన విద్యుద్దీపాల నడుమ అందమైన కొండమీదిరాయుని కోవెల.. సాయంత్రమైతే అనంతసాగరం చెరువు వద్ద కనిపించే వాతావరణం నగరవాసులను కట్టిపడేస్తుంది. పౌర్ణమి రోజైన గురువారం నిండు చందమామ మరింతగా ఆ ప్రాంతాన్ని అందంగా మార్చి చూపరులను ఆకట్టుకున్నాడు. మైమరిపించాడు.

– జి.వీరేష్ సాక్షి ఫొటోగ్రాఫర్, అనంతపురం



క్లుప్తంగా

రాష్ట్ర స్థాయి శిక్షణకు 'ఆపదమిత్ర'ల ఎంపిక

అనంతపురం సిటీ: ఈ నెల 10 నుంచి 21వ తేదీ వరకూ శ్రీకాళహస్తిలో జరిగే ఆపదమిత్రల రాష్ట్ర స్థాయి శిక్షణకు ఉమ్మడి జిల్లాకు చెందిన ఎనిమిది మంది ఎంపికయ్యారు. ఈ మేరకు జెడ్పీ సీఈఓ భాస్కరరెడ్డి గురువారం వెల్లడించారు. ఎంపికైన వారిలో పుట్లూరుకు చెందిన భీకన్నగారి శిరీష, రామతులసి, నాగ చౌడేశ్వర బాబు, గుడిబండకు చెందిన ప్రదీప్, పీసీ నరేష్, రొళ్లకు చెందిన నాగేంద్ర, అనిల్‌కుమార్, మంజునాథ ఉన్నారు.

హెచ్ఐవీ రోగులకు మందులు అందజేయండి

- ఏపీ సాక్స్ రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ కామేశ్వరప్రసాద్



సూచనలిస్తున్న డాక్టర్ కామేశ్వరప్రసాద్

అనంతపురం సప్తగిరి సర్కిల్: హెచ్ఐవీ రోగులు క్రమం తప్పకుండా మందులు తీసుకోల్లేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఏపీ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ(సాక్స్) అదనపు డైరెక్టర్ డాక్టర్ కామేశ్వరప్రసాద్ సూచించారు. అనంతపురం ప్రభుత్వ సర్వజనాస్పత్రిలోని ఐసీటీసీ, ఏఆర్‌టీ, ప్రభుత్వ మెడికల్ కళాశాలలోని వైరల్ లోడ్ కేంద్రాలను గురువారం ఆయన తనిఖీ చేశారు. పలు రికార్డులు పరిశీలించారు. ప్రతి నెలా హెచ్ఐవీ రోగులు మందులు సక్రమంగా తీసుకోవడం లేదని గుర్తించి, కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారికి మందులను చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు సత్యనారాయణ, షేర్ ఇండియా డాక్టర్ రాజేంద్రప్రసాద్, జిల్లా కో- ఆర్డినేటర్ రమణ, సురేష్, కమలాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

నేత్రపర్వం... రథోత్సవం




ఉరవకొండ: రథాన్ని లాగుతున్న భక్తులు



గుంతకల్లు రూరల్: కదిరప్ప స్వామి రథోత్సవాన్ని ప్రారంభిస్తున్న ప్రముఖులు

ఉరవకొండ/గుంతకల్లు రూరల్: చైత్ర పౌర్ణమిని పురస్కరించుకుని ఉరవకొండలో మల్లేశ్వరస్వామి, గుంతకల్లు మండలం నాగసముద్రంలో కదిరప్ప స్వామి రథోత్సవాలు గురువారం నేత్రపర్వంగా సాగాయి. జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలిరావడంతో రథోత్సవాలు జనసంద్రమయ్యాయి. ఉరవకొండలోని ఆలయంలో ఉదయం స్వామి వారికి విశేష పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి ఉత్సవ మూర్తులను విశేషంగా అలంకరించిన రథంపై అధిష్టింపజేసి హర నామస్మరణతో భక్తులు ముందుకు లాగారు. అలాగే కదిరప్ప స్వామి ఆలయం వద్ద 12 జంటలకు సామూహిక ఉచిత వివాహం జరిపించారు. అంతకు ముందు వేకువజామునే లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం నిర్వహించారు. సాయంత్రం ఉత్సవమూర్తులను రథంపై అధిష్టింపజేసి గోవింద నామస్మరణతో భక్తులు ముందుకు లాగారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగలక్ష్మి, జిల్లా కబడ్డీ అసోషియేషన్ అధ్యక్షుడు మంజునాథ్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు నరసింహులు, జయసింహారెడ్డి, బీజేపీ నేత విశ్వనాథ్, డాక్టర్ కీర్తి కిరణ్‌రెడ్డి, డాక్టర్ గ్రంధి నాగవెంకటేష్, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి సోమిరెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు జయరామిరెడ్డి, నాయకులు సుంకిరెడ్డి, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేడు గుడ్ ఫ్రైడే



ముస్తాబైన అరవింద్‌నగర్‌లోని సీఎస్ఐ చర్చి

అనంతపురం కల్చరల్: క్షమాపణే జీవిత మార్గంగా, త్యాగానికి ప్రతీకగా నిలిచిన క్రీస్తు సిలువనెక్కిన శుభ శుక్రవారం (గుడ్ ఫ్రైడే) ప్రత్యేక ప్రార్థనలకు జిల్లాలోని చర్చిలు ముస్తాబయ్యాయి. ఆదివారం ఈస్టర్ పర్వదినం కూడా కావడంతో నిర్వాహకులు సర్వాంగ సుందరంగా ప్రార్థనా మందిరాలను తీర్చిదిద్దారు. గుడ్‌ఫ్రైడే, ఈస్టర్‌ను పురస్కరించుకుని 'రన్ ఫర్ జీసెస్' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రెవరెండ్ బెన్‌హర్‌బాబు తెలిపారు.

రూ.2వేల కోట్ల లావాదేవీలే లక్ష్యం

- బ్రాంచి మేనేజర్ల సమీక్షలో డీసీసీబీ ఛైర్‌పర్సన్ ఎం.లిఖిత



మాట్లాడుతున్న డీసీసీబీ ఛైర్‌పర్సన్ ఎం.లిఖిత

అనంతపురం అగ్రికల్చర్: ప్రస్తుత 2023–24 ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు బ్యాంకు టర్నోవర్ రూ.2 వేల కోట్లను అధిగమించేలా వ్యాపార ప్రణాళికలు అమలు చేయాలని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) మేనేజర్లను ఆ బ్యాంక్ ఛైర్‌పర్సన్ ఎం.లిఖిత ఆదేశించారు. నూతన వ్యాపార ప్రణాళిక అమలుపై డీసీసీబీ హాల్‌లో సీఈఓ ఏబీ రామ్ ప్రసాద్ అధ్యక్షతన బ్రాంచ్ మేనేజర్లతో గురువారం ఉదయం ఆమె సమీక్షించారు. మార్చి 31తో ముగిసిన 2022–23 ఆర్థిక సంవత్సరానికి గాను బ్యాంక్ వ్యాపార లావాదేవీలు రూ.1,629 కోట్లకు చేరుకుందని, ఓవరాల్‌గా రూ.2.53 కోట్ల నికరలాభం వచ్చినట్లుగా వివరించారు. బ్యాంకులో డిపాజిట్లు రూ.525 కోట్లు ఉండగా... నిరర్థక ఆస్తులు (ఎన్‌పీఏ) 6 శాతంతో రూ.66 కోట్లు ఉన్నట్లు తెలిపారు. ఎన్‌పీఏను తగ్గించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం, నాబార్డు, ఆప్కాబ్ సహకారంతో అందివచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.2వేల కోట్ల లక్ష్యాన్ని అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూనే మిగతా వర్గాలకు పెద్ద ఎత్తున రుణాలు, బ్యాంకింగ్ సేవలు అందించాలన్నారు. 2022–23లో అత్యుత్తమ సేవలు అందించిన తాడిపత్రి, కొత్తచెరువు, అనంతపురం బ్రాంచి మేనేజర్లు, అలాగే ప్రతిభ కనబరిచిన బ్యాంకు సిబ్బందిని సత్కరించారు. సమావేశంలో జీఎం కె.సురేఖారాణి, డీజీఎంలు సుఖదేవబాబు, రవికుమార్, ఓఎస్‌డీ దినేష్‌కుమార్, ఆప్కాబ్ సలహాదారులు సుదర్శన్‌రావు, వెంకటేశ్వరరావు, నాబార్డు డీడీఎం అనురాధ తదితరులు పాల్గొన్నారు.

'సూపర్'లో అరుదైన శస్త్రచికిత్స



కోలుకున్న లక్ష్మీనారాయణను చూపుతున్న శస్త్రచికిత్స చేసిన వైద్యులు

అనంతపురం సప్తగిరి సర్కిల్: అరుదైన శస్త్రచికిత్సతో రోగికి పునర్జన్మను ప్రసాదించి మరో రికార్డును అనంతపురం సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి వైద్యులు సొంతం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను వైద్యులు గురువారం వెల్లడించారు. వజ్రకరూరు మండలం గూళ్లపాళ్యం గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ కొంతకాలంగా గుండె నొప్పి, ఆయాసంతో బాధడుతున్నాడు. దీంతో కుటుంబసభ్యులు కర్నూలులోని సర్వజనాస్పత్రికి తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు అతనికి బైపాస్ సర్జరీ అవసరమని గుర్తించారు. అయితే ఈ వయసులో శస్త్రచికిత్స చేయడం రోగికి ఇబ్బందికరంగా ఉంటుందని వైద్యులు తిరస్కరించారు. కొన్ని రోజుల క్రితం గుండె నొప్పి తీవ్ర కావడంతో గుంతకల్లు ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లారు. ప్రథమ చికిత్స అనంతరం వైద్యుల సూచన మేరకు అనంతపురం సర్వజనాస్పత్రికి... అక్కడి నుంచి ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి తరలించారు. రోగి ఆరోగ్య పరిస్థితిపై అధ్యయనం చేసిన సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి కార్డియాలజీ విభాగం వైద్య నిపుణుడు డాక్టర్ సుభాష్‌చంద్రబోస్... వెంటనే శస్త్రచికిత్సకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు. పూర్తిగా మూసుకుపోయిన గుండెకు రక్తాన్ని అందించే నాళాలను అనస్థీషియా వైద్యుల సహకారంతో గత గురువారం పూర్తి చేశారు. ప్రస్తుతం రోగి పరిస్థితి గతంలో కంటే మెరుగ్గా ఉంది. మరో నాలుగు నెలల తర్వాత సాధారణ స్థాయికి చేరుతాడని వైద్యులు వెల్లడించారు. ఈ సందర్భంగా కార్డియాలజీ విభాగాన్ని ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీదేవి, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్రహ్మణ్యం ప్రత్యేకంగా అభినందించారు. కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఈ తరహా శస్త్రచికిత్సకు రూ.8 లక్షలు వ్యయమవుతుందని, ఇంతటి ఖరీదైన వైద్యాన్ని వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం కింద పూర్తి ఉచితంగా నిర్వహించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో బయో మెడికల్ ఇంజినీర్ సురేష్, సిబ్బంది సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

యువగళంలో 'తమ్ముళ్ల'కు అవమానం



కమ్మూరు వద్ద సెల్ఫీ కోసం వచ్చిన తమ్ముళ్లకు హాయ్ చెబుతూ వెళ్లిపోతున్న నారా లోకేష్

కూడేరు/గార్లదిన్నె: నారా లోకేష్ 'యువగళం' పాదయాత్రలో తెలుగు తమ్ముళ్లకు అవమానం ఎదురైంది. తమ యువనేతతో సెల్ఫీ కోసం ఉత్సాహం చూపగా.. సెక్యూరిటీ సిబ్బంది పక్కకు నెట్టేశారు. గురువారం ఉదయం 9:30 గంటలకు కూడేరులోని సంగమేశ్వర కాలనీలో 'సెల్ఫీ విత్ లోకేష్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకే ప్రాధాన్యం ఇచ్చారు. ఆ సమయంలో లోకేష్‌తో సెల్ఫీ దిగేందుకు పలువురు యువకులు ముందుకు రాగా సెక్యూరిటీ సిబ్బంది పక్కకు నెట్టేశారు. ఈ విషయాన్ని లోకేష్ ఏమాత్రం పట్టించుకోకుండా చేతులు ఊపుతూ ముందుకు సాగిపోయారు. దీంతో భంగపడిన తమ్ముళ్లు తమ మెడలోని కండువాలు తీసి పడేసి అసహనం వ్యక్తం చేశారు. కాగా, కూడేరు పర్యటనలో భాగంగా సంగమేశ్వరుడి ఆలయాన్ని దర్శించుకుని, అరవకూరుకు చేరుకుని స్థానికులతో మాటామంతీ, కమ్మూరులో బీసీలతో ముఖాముఖిలో పాల్గొన్నారు. మధ్యాహ్నం 1:30 గంటలకు భోజన విరామం అనంతరం 3:30 గంటలకు పాదయాత్ర ప్రారంభించి రాత్రి 7 గంటలకు గార్లదిన్నె మండలం కోటంకలోకి చేరుకున్నారు. రాత్రికి అక్కడే బస చేశారు. లోకేష్ వెంట ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, ఆ పార్టీ నేతలు బీకే పార్థసారథి, శ్రీధర్ చౌదరి తదితరులు ఉన్నారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు
ప్రతి మంగళ, శుక్రవారములలో

JCB GOLDFIELDS WALK-IN INTERVIEW
JCB SERVICE ENGINEERS (HL & BHL): (MALE)
Wanted Service Engineers to work at for Ananthapur and Sri Satya Sai Districts having qualification of DME/Diploma/ITI with minimum 2 to 3 years service experience in Construction Equipment / Automobile/ Commercial Vehicle Service.
TRAINEES Wanted Service Trainees and also Welder Trainees for service having qualification of ITI/Diploma.
Fresher's can also apply. Salary is not a constraint for the right candidates.
INTERVIEW DATES: 07.04.2023 to 11.04.2023, TIMING: 10:00 am to 5:00 pm.
VENUE M/s GOLD FIELDS
Beside Andhra Jyothi Press, NH-44, Bypass Road,
ANANTHAPUR - 515004. PH.NO: 9553073131 & 9394382077
EMAIL-ID:- goldfieldshr@gmail.com & mshafiulla@goldfieldsjcb.in

బీజేపీ నిరంకుశ పాలనపై ప్రచార జాతా

అనంతపురం సిటీ: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్, మతోన్మాద విధానాలపై ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు ఊరూరా ప్రచార యాత్రలు, సభలు నిర్వహించాలని సీపీఎం, సీపీఐ నిర్ణయించాయి. ఇందుకు సంబంధించిన వివరాలను అనంతపురంలోని గణేనాయక్ భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్, సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ వెల్లడించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 14 నుంచి 30 తేదీ వరకూ జిల్లాలోని అన్ని ప్రాంతాలు, గ్రామాల్లో తమ యాత్రలు, సభలు కొనసాగుతాయని ప్రకటించారు. ఈ నెల 14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌కు నివాళులర్పించడం, 15న బుక్కరాయసముద్రం మండలం జంతలూరులో శంకుస్థాపన చేసిన కేంద్రీయ విశ్వవిద్యాలయం నుంచి అనంతపురం వరకూ పాదయాత్ర, అలాగే గుంతకల్లు రైల్వే జోన్ సాధనకు పాదయాత్ర చేపట్టనున్నట్లు వివరించారు.

లిఫ్ట్ గుంతలో పడి వ్యక్తి మృతి



మృతుడు అశ్వత్థప్ప

అనంతపురం శ్రీకంఠంసర్కిల్: కార్పొరేట్ ఆస్పత్రిలోని లిఫ్ట్ గుంతలో పడి ఓ వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన మేరకు.. శ్రీసత్యసాయి జిల్లా ఓడీసీ మండలం శేషయ్యగారిపల్లికి చెందిన అశ్వత్థప్ప (70), కొంత కాలంగా ఆయాసంతో బాధపడుతున్న తన అక్క లక్ష్మీదేవమ్మకు చికిత్స చేయించేందుకు బుధవారం అనంతపురానికి పిలుచుకుని వచ్చి చంద్ర హాస్పిటల్‌లో చేర్పించాడు. గురువారం ఉదయం 8.30 గంటలకు తనకు తోడుగా వచ్చిన గంగులప్పను వెంట బెట్టుకుని టిఫిన్ చేసేందుకు ఆస్పత్రిలోని నాల్గో అంతస్తు నుంచి లిఫ్ట్ ద్వారా కిందకు వచ్చేందుకు అశ్వత్థప్ప సిద్ధమయ్యాడు. ఫస్ట్‌ఫ్లోర్‌లో ఉన్న లిఫ్ట్ కోసం బటన్ నొక్కి కాసేపు వేచి ఉన్నాడు. అనంతరం లిఫ్ట్ తలుపు తీసి కాలు లోపలకు పెట్టగానే కిందకు పడిపోయాడు. సాంకేతిక లోపం కారణంగా లిఫ్ట్ ఫస్ట్ ఫ్లోర్‌లోనే ఉండిపోయింది. తలుపు మాత్రమే తెరుచుకుంది. నాల్గో అంతస్తు నుంచి కిందకు పడడంతో అశ్వత్థప్ప అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న మూడో పట్టణ సీఐ కత్తి శ్రీనివాసులు పరిశీలించి, కేసు నమోదు చేశారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

PARAMEDICAL
■ B.Sc Nursing,BPT& Paramedical Courses Available. DMLT, Anesthesia, Dialysis, Cardiology, Cathlab, Opthalmic. Any Inter Eligible, Tirupati, 7416478396, 7416478395. [T-479]

NURSING ADMISSIONS
■ ఓఫ్లీ గర్ల్స్ కాలేజీలో, Govt. సీట్స్, GNM (నర్సింగ్) నందు ఫ్రీ ఎడ్యుకేషన్, కాలేజీలోనే హాస్టల్. అర్హత : ఇంటర్ ఏ గ్రూప్ అయినా OK, సంప్ర : జి. మురళీ, 9030661651. [A-734351]

EAMCET - NEET - JEE
■ 150 seats in 2022. హాస్టల్ వసతి కలదు. శారద అకాడమి, 2nd Cross, అశోక్‌నగర్, అనంతపురము. సెల్ : 9866117303, 6281158454. [A-7676]

EAPCET-NEET
■ Coaching for NEET, EAPCET (MED & ENG). Classes start from April 1st. Separate hostel's for Boys & Girls. Contact Sai Institution, Kamalanagar, ATP. 9059723829, 8919265279. [A-642]

REAL ESTATE

PLOT FOR SALE
■ అనంతపురము టౌన్, సవీరా హాస్పిటల్ దగ్గర, 33X66 కొలతలు గల, 5 సెంట్లు - తూర్పు ఫేస్ గల ప్లాటు అమ్మబడును. డైరెక్టర్‌గా సంప్ర : 7989650600, 9866212143 [A-734367]
■ Plot for Sale 7.2 Cents Near Shivalayam Lane, Chinmaya Nagar, Near JNTU College, Anantapur. Cont: 7386211565. [A-647]

COMMERCIAL SPACE RENT
■ 3000 SFT Commercial Space for Rent. # SS Towers, Side of SBI NRI Branch, Ram Nagar, Anantapur. 9440285382 [A-2395]

SERVICES

రెడ్డీస్ వివాహవేదిక "బంధం"
■ Bandham - Reddy మ్యాట్రిమోని, మీరు కోరుకున్న వధూవరుల సంబంధాల్ని మీ ముంగిటకు తెచ్చే ఏకైక వివాహ వేదిక "బంధం". సెల్ : 80992 45999. [A-734370]

WANTED
■ HDFC లైఫ్ ఇన్సూరెన్స్ నందు పార్ట్ / ఫుల్ టైం వర్క్ చేయుటకు హౌస్ వైఫ్, జాబ్ హోల్డర్స్, రిటైర్డ్ ఎంప్లాయిస్ అడ్వయిజర్స్ / పార్టనర్స్ కావలెను. నెలకు 25 వేలు పైగా ఆదాయం. సెల్ :6304379923 [A-734366]
■ SBI లైఫ్ ఇన్సూరెన్స్ నందు అడ్వయిజర్స్ నియామకాలు. నెలకు కనీస ఆదాయం : రూ. 25,000/-, 10th. క్లాస్ పాస్ అయి, 25 ఇయర్స్ ఉండాలి. సెల్: 8309937364. [A-734368]
■ SBI లైఫ్ ఇన్సూరెన్స్ నందు Inter పాసై 25 సం॥ పైబడిన యువతి, యువకులు అడ్వైజర్లుగా కావలెను. నెలకు కనీస ఆదాయం 25,000/-. సంప్ర॥ సెల్: 8790806618. [A-652]
■ మీ ఇంటిదగ్గర ఉండి మా కంపెనీ బల్బులు ఫిట్ చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15000 నుంచి 20,000 వరకు జీతం.మరిన్ని వివరాలకై 9000408325 [G-1152528]
■ మ్యాన్ పవర్ & సెక్యూరిటీ ఫీల్డ్‌లో అనుభవమున్న ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. Contact : Mega Group Man Power & Security. Cell : 70326 10569, 70931 25169. [NA-5483]
■ అతి తక్కువ పెట్టుబడితో కంపెనీ నుండి పంపించే పాత రికార్డ్స్ చూసి కొత్తరికార్డ్స్ వ్రాసినందుకు వారంవారం అధిక ఆదాయం పొందండి. వివరాలకు ఫోన్ చేయండి. 77308 99503 [G-539]
■ మా S.R సంస్థ నందు పనిచేయుటకు 10th, Inter, Diploma (P/F) అయి 25 సం॥లోపు యువతి యువకులు కావలెను. సంపాదన నెలకు 12000/- to 25000/- + రూం ఫ్రీ. సెల్: 7989389001. [WA-6933]
■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీవసతి + భోజనం. జీతం: 16k - 18k ఏజెంట్ కమీషన్ 6K. ఫోన్: 9640258899 [HA-1164]
■ అనంతపురం జిల్లా గార్లదిన్నెలో ఉన్న ఎడ్యుకేషనల్ సర్వీస్ Office లో టెలికాలర్స్‌గా Work చేయడానికి Females కావలెను. సంప్ర॥ సెల్: 8977502169. [A-2394]
■ WANTED (ONLY FEMALES) Receptionist, Tele Callers. Qul: Degree / B.Tech., Sal : 8K-12K + Incentives. Loc: ATP. Ph: 6303220866, 9963993900. [A-7670]
■ Wanted PRO'S to work in Reputed International School in Anantapur. Cont: 9100314499, 9440354441. [A-734371]
■ క్రొత్తగా ప్రారంభించిన మా కంపెనీలో 28 మంది స్త్రీ/పులకు ఉద్యోగాలు. జీతం: 13,000 + బోనస్ 6,000, రూమ్, ఫుడ్ ఫ్రీ. అర్హత : SSC to డిగ్రీ (పా/ఫె). సాయినగర్ 1వ క్రాస్, అనంతపురం. సెల్: 9701864175. [A-7673]
■ ATP టౌన్ ప్రముఖ కళాశాలలో పనిచేయుటకు అనుభవం గల కంప్యూటర్ ఆపరేటర్స్ & కాలేజ్ హాస్టల్‌లో ఉంటూ ట్యూషన్ చెప్పుటకు ట్యూటర్స్ కావలెను. సెల్: 8309105484, 8886630041. [A-653]
■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం: 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-1152524]
■ శ్రీలక్ష్మి హోమ్‌కేర్: Hydలో వృద్ధులకు, పేషెంట్లకు సేవ చేయుటకు బేబీకేర్ ఇంటి/వంటపనికి స్త్రీ/పు॥ కావలెను. జీతం: 16k-18k రూం+మీల్స్‌ఫ్రీ ✆9347148051 [G-540]
■ డ్రైవర్స్ కావలెను. జీతం: 13 వేలు + ESIC + P.F., డ్యూటీ : 8 గం॥, బస్ + భోజన సౌకర్యం కలదు. Q: 10th పాస్ / ఫెయిల్. Age: 40 సం॥ లోపు. 2 సం॥ పైగా డ్రైవింగ్ లైసెన్స్ కల్గిన వారు సంప్ర॥ హుండాయ్ గ్లోవిస్, కియా ప్లాంట్, పెనుకొండ. సెల్: సురేంద్ర - 9390490947, 9963099670. [A-734364]

ప్రకటన గోరంత ! స్పందన కొండంత !!
4 లైన్లు రూ॥ 270/-
అదనపు లైను రూ॥ 60/-
ప్రతి 3 ప్రకటనలకు 1 ప్రకటన ఉచితం
ANANTHAPURAMU : 9010567770, 9492288307, 9010588846, 9243295650
DHARMAVARAM : 9912220726, 9912220727
HINDUPUR : 9912220723, 9705346587
GUNTAKAL : 9010223701
TADEPATRI : 9912220722
MADAKASIRA : 9010200238
KADIRI : 9010593486
RAYADURG : 9010470185

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

'జగనన్నే మా భవిష్యత్తు'ను విజయవంతం చేయండి




మాట్లాడుతున్న మంత్రి కేవీ ఉషశ్రీ చరణ్

కళ్యాణదుర్గం: కులమతాలు, ప్రాంతాలకు అతీతంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేయాలని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ పిలుపునిచ్చారు. స్థానిక ఆమె క్యాంపు కార్యాలయంలో గురువారం సాయంత్రం మీడియాతో మాట్లాడారు. 'సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా జగనన్నే మా భవిష్యత్తు పేరుతో ప్రతిష్టాత్మకంగా ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించనున్నాం. ఇందులో భాగంగా ఈ నెల 7వ తేదీ నుంచి 20వ తేదీ వరకూ ప్రతి గడపనూ గృహ సారథులు, గ్రామ/వార్డు సచివాలయం కన్వీనర్లు సందర్శించి సర్వే చేయనున్నారు. గత టీడీపీ ప్రభుత్వానికి, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ పాలనను పోల్చి చెప్పే కరపత్రాలను అందిస్తారు. ప్రజా మద్దతు పుస్తకంలోని ప్రశ్నలు అడిగి ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని నమోదు చేస్తారు. మద్దతు తెలిపిన వారికి డోర్, మొబైల్ స్టిక్కర్లు ఇవ్వబడుతాయి. 82960 82960 నంబర్‌కి మిస్డ్ కాల్ ఇవ్వాలని కోరుతారు. ఇలా జిల్లా వ్యాప్తంగా ప్రతి కుటుంబం తలుపు తట్టాలి. ఇందుకు ఆయా నియోజకవర్గాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ విభాగాల డైరెక్టర్లు, ప్రతినిధులు, యువజన సంఘాలు సమన్వయంతో పనిచేయాలి. జగనన్నే మా భవిష్యత్తును ఒక యజ్ఞంలా విజయవంతం చేయాలి' అని పిలుపునిచ్చారు.

జీవితాలు త్యాగం చేసిన కుటుంబంపై విమర్శలా?

- నోరు అదుపులో పెట్టుకో లోకేష్
- విలువలు కల్గిన నేత విశ్వేశ్వరరెడ్డి
- వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య



మాట్లాడుతున్న పైలా నరసింహయ్య

అనంతపురం క్రైం: 'ఉరవకొండ ప్రాంత ప్రజల కోసం తమ జీవితాలనే త్యాగం చేసిన కుటుంబం నుంచి వచ్చి, విలువలతో కూడిన జీవితం గడుపుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డిపై ఆరోపణలు చేయడానికి నీకు నోరెలా వచ్చింది? నోరు అదుపులో పెట్టుకో లోకేష్! లేకపోతే ప్రజాగ్రహానికి గురవవుతావు' అంటూ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య హెచ్చరించారు. గురువారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డిపై లోకేష్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. అధికారంలోకి వస్తే తామేమి చేస్తామో పాదయాత్రలో చెప్పకుండా కేవలం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలను లక్ష్యంగా చేసుకుని రెచ్చేగొట్టేలా ప్రసంగాలు చేయడం సబబు కాదన్నారు. విద్యార్థి దశ నుంచే పోరాటాలు, ప్రజా ఉద్యమాలు చేసి మచ్చలేని నాయకుడిగా విశ్వేశ్వరరెడ్డి పేరు తెచ్చుకున్నారన్నారు. వారి నాన్న రాకెట్ల నారాయణరెడ్డి తన సొంత భూములను పేదలకు పంచిపెట్టారని గుర్తుచేశారు. ఆ రోజుల్లో వారి కుటుంబానికి వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్చుకోలేక అప్పట్లో కొందరు భూస్వాములు నకిలీ నక్సలైట్ల పేరుతో నారాయణరెడ్డిని, రవీంద్రారెడ్డిని హత్య చేయించారని గుర్తు చేశారు. అధికారంలో ఉన్నా.. లేకున్న ఉరవకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా నడిపించేందుకు విశ్వ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. గాలిమరల ఏర్పాటుకు సంబంధించి రైతుల భూములను చౌకగా కొనుగోలు చేసి, సదరు కంపెనీకు అధిక ధరకు విక్రయించి సొమ్ము చేసుకున్న నయవంచక ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌ను పక్కన పెట్టుకుని అసత్య ఆరోపణలు సిగ్గుచేటన్నారు. అమరావతి భూ కుంభకోణంలోనూ పయ్యావుల అక్రమంగా భూములు కొనుగోలు చేశాడని, సారాయి, జూదాన్ని ప్రోత్సహిస్తూ అరాచక శక్తులకు ఊతమిస్తున్న కేశవ్ దుర్మార్గాలను కప్పిపుచ్చుతూ విశ్వపై విమర్శలు చేయడం దుర్మార్గమన్నారు. అధికారాన్ని అడ్డంపెట్టుకుని ఏపీ ఫైబర్ నెట్, డేటా స్కాం, తదితర వాటిలో రూ.వందల కోట్ల అవినీతికి పాల్పడిన నీచ చరిత్ర చంద్రబాబు, లోకేష్‌దన్నారు. విలువల కలిగిన నేతలపై ఇష్టానుసారంగా నోరు పారేసుకుంటే ఊరుకునేది లేదన్నారు.

లోకేష్ పాదయాత్రలో భగ్గుమన్న విభేదాలు

శింగనమల/గార్లదిన్నె: నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర సాక్షిగా శింగనమల నియోజకవర్గంలో టీడీపీలో వర్గ విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. గురువారం గార్లదిన్నెలో బహిరంగ సభ వద్ద ఫ్లెక్సీల ఏర్పాటు అంశంలో ద్విసభ్య కమిటీ, బండారు శ్రావణి వర్గీయులు ఘర్షణ పడ్డారు. బండారు శ్రావణి ఫ్లెక్సీలు వేయనివ్వకుండా ద్విసభ్య కమిటీ సభ్యులు, అనుచరులు అడ్డుకున్నారు. ఎస్సీ రిజర్వేషన్ నియోజకవర్గం కావడంతో గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలైన బండారు శ్రావణిని పార్టీ అధిష్టానం నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నియమించింది. అయితే ఎస్సీ మహిళ కింద పనిచేయడం ఇష్టంలేని అగ్రవర్ణాలకు చెందిన ఆలం నరసానాయుడు, ముంటిమడుగు కేశవ రెడ్డి... గ్రూపు రాజకీయాలకు తెరదీయడంతో అధిష్టానం ద్విసభ్య కమిటీని నియమించింది. అప్పటి నుంచి నియోజకవర్గంలో వర్గవిభేదాలు మరింత తారాస్థాయికి చేరుకున్నాయి. ఇదే అదనుగా ఓ వర్గం నాయకులు ఎంఎస్ రాజును లాబీయింగ్ చేశారు. పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడిగా రాజు నియమితులైన తర్వాత ప్రతి మండలంలోనూ గ్రూపులుగా టీడీపీ కార్యకర్తలు విడిపోయారు. ఇదే ధోరణి లోకేష్ పాదయాత్రలోనూ వ్యక్తమైంది. శింగనమల నియోజకవర్గంలో పాదయాత్రకు సంబంధించి రూట్ మ్యాప్ ఎంపికలో శ్రావణి ప్రమేయాన్ని అగ్రవర్ణ నేతలు పూర్తిగా అడ్డుకున్నారు. సభాస్థలి వద్ద ఫ్లెక్సీల ఏర్పాటు అంశంలోనూ వివక్ష చూపుతూ శ్రావణి వర్గీయులతో ఘర్షణ పడ్డారు. అన్నింటా తమ మాటే నెగ్గేలా అగ్రవర్ణ నాయకులు పావులు కదిపుతూ అడుగడుగునా బండారు శ్రావణిని అవమానం పాలు చేసే చర్యలకు దిగారు. దీనిపై లోకేష్ నోరు మెదపకపోవడం విమర్శలకు తావిచ్చింది.

కమనీయం.. రంగనాథుడి కల్యాణం



కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్న అర్చకులు



బహుమతి ప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, తదితరులు

తాడిపత్రి: మండలంలోని ఆలూరులో కోనలో వెలసిన రంగనాథస్వామి కల్యాణోత్సవం గురువారం నేత్రపర్వంగా సాగింది. ఈ సందర్భంగా తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పట్టు వస్త్రాలను సమర్పించారు. తెల్లవారుజామున ఆలయంలో విశేష పూజలు, అలంకరణలు పెద్ద ఎత్తున జరిగాయి. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథస్వామి ఉత్సవమూర్తులను కల్యాణవేదికపై అధిష్టింపజేసి వేదమంత్రోచ్ఛారణలతో కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఆలయ సిబ్బంది ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. కాగా, ఆలూరు కోన రంగనాథస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని గురువారం ఏర్పాటు చేసిన బండలాగుడు పోటీలను వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి ప్రారంభించారు. విజేతలకు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డితో కలసి రమేష్‌రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. సాయంత్రం రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ ఈఓ సుబ్రమణ్యం, కమిటీ ఛైర్మన్ రామచంద్రారెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఆటిజం పోస్టర్ల ఆవిష్కరణ

అనంతపురం సప్తగిరి సర్కిల్: స్థానిక జిల్లా త్వరిత చికిత్స కేంద్రంలో ప్రపంచ ఆటిజం దినోత్సవాన్ని పురస్కరించుకుని వైద్యాధికారి డాక్టర్ నారాయణస్వామి ఆధ్వర్యంలో గురువారం పోస్టర్లు ఆవిష్కరించారు.

ఇంటి వద్దకే 'ఫ్యామిలీ డాక్టర్'

ఆత్మకూరు: మండలంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. మండలంలోని ముట్టాలలో వైద్య సిబ్బంది మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంప్‌లో 14 రకాల పరీక్షలు, 105 రకాల మందులు వివిధ రకాల జబ్బులకు ఇచ్చారు. 38 మంది గర్భిణులకు ఏడుగురు బాలింతలకు పరీక్షలు నిర్వహించి మందులను ఇచ్చారు డాక్టర్ సబిహా సుల్తానా, ఎంపీహెచ్ఓ నాగేశ్వరయ్య, ఆశాకార్యకర్తలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూలో వీసీ ఆకస్మిక తనిఖీ



విద్యార్థినితో మాట్లాడుతున్న వీసీ రంగ జనార్దన

అనంతపురం సిటీ: జేఎన్‌టీయూ–ఏలోని పలు విభాగాలను ఉప కులపతి ఆచార్య జి.రంగ జనార్దన గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలోని ప్రధాన బిల్డింగ్‌లో నిర్వహిస్తున్న వివిధ తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. బోధన ఎలా ఉందని ఆరా తీశారు. విద్యార్థుల హాజరు ఎలా ఉందో రికార్డులు చూశారు. సివిల్ ఇంజినీరింగ్ విభాగంలోని ల్యాబొరేటరీలనూ తనిఖీ చేశారు. ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగ తరగతి గదులను పరిశీలించారు. అధికారులకు సలహా, సూచనలు ఇచ్చారు. సమయ పాలన పాటించడంతో పాటు విధి నిర్వహణలో అంకితభావంతో పని చేయాలని ఆదేశించారు. వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య భవాని, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

బీఎడ్ కళాశాల ప్రిన్సిపాల్‌కు జాతీయ స్థాయి అవార్డు



అవార్డు అందుకున్న సదాశివరెడ్డి

అనంతపురం సిటీ: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ సంయుక్త ఆచార్యుడు, ఎస్కేయూ బీఎడ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఆర్ సదాశివారెడ్డికి అరుదైన అవార్డు దక్కింది. గురువారం బెంగళూరు విశ్వ విద్యాలయం వారు భీమ్‌రావు అంబేడ్కర్ రత్న అవార్డు ప్రదానం చేసి సత్కరించింది. సామాజిక ఉద్యమాలతో పాటు కరోనా పరిస్థితుల్లో, వరద ప్రభావిత ప్రాంతాల్లో సదాశివారెడ్డి చేసిన సామాజిక సేవా కార్యక్రమాలకు ఈ అవార్డు లభించింది. ఆయన సేవలను మెచ్చి బెంగళూరు విశ్వవిద్యాలయం వారు రూ.25 వేల నగదు, అవార్డుతో సత్కరించారు.

సస్పెన్షన్ ఎత్తివేయాలి



డీఈఓకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

రాప్తాడురూరల్: పదో తరగతి, ఓపెన్ పరీక్షల్లో సస్పెన్షన్‌కు గురైన ఇన్విజిలేటర్లను రీటక్ చేసేలా చూడాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) నాయకులు జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.సాయిరామ్‌ను కలిసి విన్నవించారు. గురువారం డీఈఓను కలిసి వినతిపత్రం అందజేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. డీఈఓను కలిసిన వారిలో ఫ్యాప్టో జిల్లా చైర్మన్ ఎస్.సిరాజుద్దీన్, సెక్రటరీ జనరల్ లింగమూర్తి, డిప్యూటీ సెక్రటరీ జనరల్ గోవిందరాజులు, శ్రీనివాసరెడ్డి, నాయకులు బి.నరసింహులు, జార్జ్, సూర్యుడు, గోపాల్‌రెడ్డి, రమణయ్య, లింగమయ్య, సూర్యనారాయణగౌడ్ తదితరులు ఉన్నారు.

ప్రతి లబ్ధిదారుడికీ అభివృద్ధిని తెలియజేయండి



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అనంత, జిల్లా అధ్యక్షుడు పైలా, మేయర్ వసీం, అహుడా చైర్మన్ మహాలక్ష్మి



కార్యక్రమానికి హాజరైన కార్పొరేటర్లు, కన్వీనర్లు

- 20లోపు 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమం పూర్తి చేయండి
- ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం క్రైం: 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని' ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. 'వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోని మూడున్నరేళ్ల పాలనలో ప్రజలకందిస్తున్న సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధిని లబ్ధిదారులకు ధైర్యంగా తెలియజేయాలన్నారు. గత ప్రభుత్వంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఇంటి వద్దకే సంక్షేమం అందుతోందన్నారు. శుక్రవారం రాంనగర్‌లోని రాయల్ ఫంక్షన్ హాల్‌లో క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, గృహసారథులు, డివిజన్ కన్వీనర్లు, కార్పొరేటర్లతో కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఏవిధంగా ముందుకెళ్లాలని ఎమ్మెల్యే సుదీర్ఘంగా తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోనే ఏ ప్రభుత్వం చేయని విధంగా 89 నుంచి 90 శాతం ఇచ్చిన హామీలను సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నెరవేర్చారన్నారు. నగరంలో రూ.800 కోట్లతో బ్రిడ్జ్, ఫోర్ వే, గుత్తి రోడ్డు, విద్యుత్ నగర్, జేఎన్‌టీయూ, తదితర ప్రాంతాల్లో చేసిన అభివృద్ధిని గుర్తు చేశారు. వలంటీర్, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, కార్పొరేటర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వైఎస్సార్ సీపీ నాయకులు బృందంగా ఏర్పడి ఈ నెల 7 నుంచి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి, అభివృద్ధిని తెలియజేయాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ నెల 7 నుంచి 20లోపు ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు.

అసత్య ఆరోపణలపై మండిపాటు

పాదయాత్రలో టీడీపీ నేత లోకేష్ చేసిన అసత్య ఆరోపణలపై ఎమ్మెల్యే తీవ్రస్థాయిలో స్పందించారు. తాను ఎంపీగా ఉండగా 2013లో అనంతకు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి మంజూరయ్యిందన్నారు. రూ.80 కోట్లు కేంద్రం, రూ.30 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సి ఉంటే, గత టీడీపీ ప్రభుత్వం ఆ నిధులను చెల్లించలేదన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆ నిధులను విడుదల చేయించి, ప్రస్తుతం సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో ఐదుగురు స్పెషలిస్టులతో వైద్యం అందించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ హయాంలోనే నేషనల్ హైవే పరిధిలోకి బ్రిడ్జిని తీసుకొచ్చి, రూ.312 కోట్లతో 9.1 కిలోమీటర్ల మేర ఫోర్ వే, బ్రిడ్జ్ పనులు చేపట్టేలా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటే, లోకేష్, ఆపార్టీ నాయకులు తప్పుడు ప్రచారం చేశారన్నారు. సోషల్ మీడియాను వినియోగించుకొని ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం వైఎస్సార్‌సీపీ నగరాధ్యక్షుడు, జేసీఎస్ కన్వీనర్ చింతా సోమశేఖర్ రెడ్డి మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి సంబంధించి డోర్ టూ డోర్ క్యాంపైన్‌పై తెలియజేశారు. వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య మాట్లాడుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కార్యోన్ముఖులు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, అహుడా చైర్మన్ మాలక్ష్మి శ్రీనివాస్, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఓబరెడ్డి, జేసీఎస్ కన్వీనర్లు ఆలమూరు శ్రీనివాస్ రెడ్డి, కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, చింతకుంట మధు, లక్ష్మన్న, కార్పొరేటర్లు శేఖర్ బాబు, టీవీ చంద్రమోహన్‌రెడ్డి, కమల్‌భూషణ్, సుజాత, పార్టీ అనుబంధ జోనల్ ఇన్‌చార్జ్‌లు రమేష్‌గౌడ్, రిలాక్స్ నాగరాజు, అనుబంధ సంఘాల అధ్యక్షులు ఉమ్మడి మదన్‌మోహన్ రెడ్డి, సైఫుల్లాబేగ్, పార్టీ జిల్లా మహిళాధ్యక్షురాలు శ్రీదేవి, నగరాధ్యక్షురాలు కృష్ణవేణి పాల్గొన్నారు.

నేడు జగనన్నే మా భవిష్యత్తు : నగరంలోని నవోదయ కాలనీ ఆటో స్టాండ్ వద్ద శుక్రవారం ఉదయం 10 గంటలకు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ప్రారంభమవుతుందని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. పార్టీ శ్రేణులందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

చివరి వరకూ వైఎస్సార్‌సీపీలోనే ఉంటా



మాట్లాడుతున్న సర్పంచు వెంకటేష్‌నాయక్

ఆత్మకూరు: ఊపిరున్నంత వరకూ వైఎస్సార్‌సీపీ కోసమే పనిచేస్తా, పార్టీ అభివృద్ధికి పాటుపడతానని సింగంపల్లి తండా సర్పంచ్ వెంకటేష్ నాయక్, అతని కుమారుడు గంగాధర్ నాయక్ తెలిపారు. బుధవారం టీడీపీ నేత నారా లోకేష్ పాదయాత్ర కూడేరుకు చేరుకుందని, అక్కడి నుంచి సింగంపల్లి తండాకు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా, ట్రాఫిక్ ఉండడంతో ద్విచక్ర వాహనాలు రోడ్డుపక్కన ఆపి, రోడ్డుపై నడుస్తున్న వెంకట రమణనాయక్, ఉదయ్ కిరణ్, గణేష్‌నాయక్, సాయి నాయక్‌లను వీడియో తీసి, టీడీపీ పాదయాత్రకు మద్దతుగా నిలిచినట్లు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ఈ విషయంపై గురువారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడారు. వైఎస్సార్ ప్రజలకు చేస్తున్న మంచిని చూసి రాజకీయాల్లోకొచ్చామన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తమకు రిజర్వేషన్ కల్పించడంతో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సర్పంచ్ పదవి అవకాశం కల్పించారని, తోపుదుర్తి బ్రదర్స్‌కు జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. ఎమ్మెల్యేతోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అడుగుజాడల్లో నడుస్తామని తెలిపారు.

జగనన్నను మరోమారు ఆశీర్వదించండి



'జగనన్నే మా భవిష్యత్' కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

- ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి
- రాచానపల్లిలో 'గడప గడపకూ మన ప్రభుత్వం'

రాప్తాడురూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటూ బడుగు, బలహీన వర్గాలకు తోడుగా నిలిచారని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం అనంతపురం రూరల్ మండలం రాచానపల్లిలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గిరిజమ్మతో కలిసి 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం చేపట్టారు. అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఇంటింటా తిరిగారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి ప్రవేశపెట్టిన పథకాలతో ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించారు.

'జగనన్నే మా భవిష్యత్' కిట్లు అందజేత : శుక్రవారం నుంచి ఈనెల 20 వరకు చేపట్టే 'జగనన్నే మా భవిష్యత్' కిట్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా పార్టీ సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులకు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని పిలుపునిచ్చారు.

'సిప్లాన్ డ్రగ్స్' కలుషితమవుతోన్న నీరు : స్థానికంగా ఉన్న సిప్లాన్ డ్రగ్స్ ఫ్యాక్టరీ కెమికల్స్‌తో భూగర్భజలాలు కలుషితమై తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సర్పంచ్ అంజియాదవ్, స్థానికులు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ ఫ్యాక్టరీ కారణంగా చుట్టుపక్కల ఎక్కడ బోర్లు వేసినా కలుషితమైన నీరు వస్తోందని, వాడుకునేందుకు కూడా ఈనీరు ఉపయోపడడం లేదని వాపోయారు. ఫ్యాక్టరీపై చర్యలు తీసుకునేలా చూడాలని ఎమ్మెల్యేను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ గుజ్జల వరలక్ష్మీ, వైస్ ఎంపీపీ కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు చంద్రకుమార్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తాటిచెర్ల నాగేశ్వరరెడ్డి, మండల కన్వీనర్ బండి పవన్, జేసీఎస్ మండల కన్వీనర్ మతం శ్యాంసుందర్, సర్పంచ్ అంజియాదవ్, ఎంపీటీసీ సభ్యుడు గౌస్, స్థానిక నాయకులు గుగ్గిళ్ల జయకృష్ణారెడ్డి, వై.రామకృష్ణారెడ్డి, భానుకోట శివ, బాలకృష్ణ, వెంకటేశు, ఉపసర్పంచ్ జీసీ రామచంద్ర, ప్రభాకర్‌రెడ్డి, చెన్నారెడ్డి పాల్గొన్నారు.

పేదల ఆరోగ్య సంరక్షణే ధ్యేయం

రాప్తాడు: వైద్య, విద్య, వ్యవసాయ రంగాలకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని, ఆదిశగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేదల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా ఆస్పత్రులను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం ఫ్యామిలీ డాక్టర్ పథకంలో భాగంగా మండలంలోని ప్రసన్నాయపల్లి పంచాయతీలోని చిన్మయనగర్‌లో ఎంపీపీ చిట్రెడ్డి జయలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు పసుపుల హేమావతి అధ్యక్షతన విలేజ్ క్లినిక్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. 104 వాహనాన్ని ప్రారంభించారు.

వారి హయాంలో1,200.. మా హయాంలో 30వేల ఇళ్లు

టీడీపీ ప్రభుత్వంలో పరిటాల సునీత మంత్రిగా ఉండగా నియోజకవర్గ వ్యాప్తంగా కేవలం 1,200 ఇళ్లు మాత్రమే ఇచ్చారని ఎమ్మెల్యే విమర్శించారు. గతంలో ఆమె తాగు, సాగు నీరు గురించి కూడా పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు మా ప్రభుత్వంలో కేవలం రాప్తాడు నియోజకవర్గానికి దాదాపుగా 30 వేల ఇళ్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. వాటిలో అన్ని ఇళ్లు నిర్మాణాలు జరుగుతున్నాయని, వివిధ దశల్లో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో సర్పంచు శశికళ, ఎంపీడీఓ సాల్మన్, వైద్యాధికారి శ్రావణి, వైస్ ఎంపీపీ బోయ రామాంజనేయులు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ జూటూరు శేఖర్, కాంట్రాక్టర్ రమణా రెడ్డి, యూత్ మండల కన్వీనర్ చిట్రెడ్డి సత్యనారాయణ రెడ్డి, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ నారాయణ స్వామి, మాజీ ఎంపీటీసీ సభ్యులు వెల్పుల రాజశేఖర్, వైఎస్సార్ సీపీ నాయకులు వెన్నపూస లోకేశ్వర్‌రెడ్డి, విజయ్‌వర్ధన్‌రెడ్డి, నాయకురాళ్లు ఉషా రాణీ, హెల్త్ సూపర్ వైజర్ అరుణమ్మ, వైద్య సిబ్బంది, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాక్షేత్రంలో ఎదుర్కోలేకే విమర్శలు





మాట్లాడుతున్న పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆలమూరు శ్రీనివాస్‌రెడ్డి, రజక కార్పొరేషన్ చైర్మన్ మీసాల రంగన్న





మాట్లాడుతున్న మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి , బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు

అనంతపురం క్రైం: ప్రజాక్షేత్రంలో ఎదుర్కోలేక టీడీపీ నేత లోకేష్ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేలను లక్ష్యంగా చేసుకొని వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని, ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిపై లోకేష్ విమర్శలు చేయడం తగదని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆలమూరు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే 'అనంతపై లోకేష్ చేసిన ఆరోపణలను ఆయన తప్పుబట్టారు. నగరంలో జరుగుతున్న ఫోర్ వే, బ్రిడ్జ్ టీడీపీ నేతల ప్రమేయం ఉందని నిరూపిస్తే రాజీనామాకి సిద్ధమన్నారు. ఎమ్మెల్యే చేసిన సవాల్‌ను స్వీకరించే దమ్ముందా లోకేష్‌కు, స్థానికంగా ఉండే టీడీపీ నాయకులకుందానని ప్రశ్నించారు. నగరాభివృద్ధికి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి కృషి చేశారన్నారు. రూ.వందల కోట్లతో అభివృద్ధి జరిగిందన్నారు. సమావేశంలో పార్టీ అనుబంధ సాంస్కృతిక విభాగం జోనల్ ఇన్‌చార్జ్ రిలాక్స్ నాగరాజు, కార్పొరేటర్ శ్రీనివాసులు, గోగుల పుల్లయ్య పాల్గొన్నారు.

గుంతల రోడ్లు మిగిల్చారు:

గత టీడీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో అభివృద్ధి విస్మరించి, అప్పటి అవినీతి పాలనతో గుంతల రోడ్లను మిగిల్చారని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి పేర్కొన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిపై లోకేష్ చేసిన ఆరోపణలను ఖండించారు. ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నగర రూపురేఖలు మార్చారన్నారు. సమావేశంలో పార్టీ నగరాధ్యక్షురాలు కృష్ణవేణి, నాయకురాళ్లు భారతి, శోభాబాయి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు శ్రీనివాసులు, రాఘవేంద్ర, నాయకులు నాగేంద్ర, నవీన్ కుమార్‌లు ఎమ్మెల్యే చేసిన అభివృద్ధిపై విలేకరుల సమావేశంలో తెలియజేశారు.

లోకేష్ స్క్రిప్ట్ అంతా అవాస్తవాలే :

టీడీపీ నేత లోకేష్ చదువుతున్న స్క్రిప్ట్ అంతా అవాస్తవాలని, కేవలం వైఎస్సార్‌సీపీని లక్ష్యంగా చేసుకొని మాట్లాడుతున్న లోకేష్, టీడీపీకి బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని రజక కార్పొరేషన్ చైర్మన్ మీసాల రంగన్న పేర్కొన్నారు. గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులతో మాట్లాడారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో టీడీపీ హయాంలో జరిగిన హత్యాకాండతో ఎంతో మంది బలైపోయిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేద ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నారన్నారు. బలహీన వర్గాలకు అండగా నిలవాలని అనునిత్యం తమ పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు పరితపిస్తున్నారన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు తమ ప్రభుత్వంలోనే సముచిత స్థానం లభించిందన్నారు. సమావేశంలో కార్పొరేటర్లు మునిశేఖర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

30 వరకు వడ్డీ రాయితీ అవకాశం

అనంతపురం క్రైం: 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్ను ఒకేసారి చెల్లిస్తే 5 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు కమిషనర్ రమణారెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 30 వరకు మాత్రమే రాయితీ సౌలభ్యం ఉంటుందన్నారు. నగరపాలక సంస్థలో, పాతూరు కూరగాయల మార్కెట్ పక్కన 17వ వార్డు సచివాలయం, రాంనగర్ మీ సేవ పక్కన ఉన్న 54 సచివాలయం, రెండోరోడ్డు స్టడీ పార్క్ పక్కన 64వ వార్డు సచివాలయం, నవోదయ కాలనీ రోడ్డులోని 41వ వార్డు సచివాలయాల్లో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

వైఎస్సార్‌సీపీలో పలువురి చేరిక

కనగానపల్లి: మండలంలోని వేపకుంటకు చెందిన టీడీపీ నాయకుడు ఎరికల వెంకటప్ప తన అనుచరులతో కలసి వైఎస్సార్‌సీపీలో చేరారు. గురువారం అనంతపురంలో వైఎస్సార్‌సీపీ నాయకులతో కలసి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సమక్షంలో పార్టీ కండువా వేసుకున్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ కార్యక్రమాలతో పాటు నియోజక వర్గంలో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు మెచ్చి వైఎస్సార్‌సీపీలో చేరినట్లు ఆయన తెలిపారు. నియోజక వర్గ వైఎస్సార్‌సీపీ నాయకుడు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి, కనగానపల్లి జెడ్పీటీసీ సభ్యుడు మారుతీప్రసాద్, పార్టీ నాయకులు కన్వీనర్ అమరనాథ్‌రెడ్డి, నాగముని, గంగుల సుధీర్ రెడ్డి, రామలింగారెడ్డి, నారాయణ పాల్గొన్నారు.

ఇంటింటికీ వెళదాం..చేసిన మంచిని చెబుదాం



కిట్లు అందిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

రాప్తాడు: ఈ నెల 7 నుంచి 20వ తేదీ వరకు 'మా నమ్మకం నువ్వే జగన్' .. జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ అందించిన పథకాలు , చేసిన మంచిని ప్రజలకు చెబుదామని గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, పార్టీ నాయకులకు యూత్ మండల కన్వీనర్ చిట్రెడ్డి సత్యనారాయణ రెడ్డి, వైస్ ఎంపీపీ బోయ రామాంజనేయులు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ జూటూరు శేఖర్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లతో 'జగనన్నే మా భవిష్యత్తు' అనే కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 7 నుంచి 20 వరకు సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు సమష్టిగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల కన్వీనర్ నారాయణస్వామి, నాయకులు సాకే చంద్ర, జయన్న, చిరుతల నాగేంద్ర, ముత్యాలు పాల్గొన్నారు.

నేటి నుంచి 'జగనన్నే మన భవిష్యత్తు'

రాప్తాడు: ఈ నెల 7 నుంచి 20 వరకు 'జగనన్నే మా భవిష్యత్తు...మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం చేపడుతున్నట్లు ఎంపీపీ చిట్రెడ్డి జయలక్ష్మి అన్నారు. నాలుగేళ్ల పాలనలో తమ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి, వారి అభిప్రాయాలను తెలుసుకుంటామన్నారు. గురువారం స్థానిక ఎంపీపీ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు.

మౌలిక సదుపాయాలు కల్పించండి

అనంతపురం సిటీ: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో మౌలిక సదుపాయాలపై వైస్ చాన్సలర్ దృష్టి పెట్టాలని ఏబీవీపీ నాయకులు చెన్నయ్య, దివాకర్ నాయక్, ఇంద్ర, వికాస్, ఓం ప్రసాద్, యుగంధర్, బాబ్జీ, రాజేశ్ కోరారు. గురువారం యూనివర్సిటీ ఆవరణలో వారు విలేకరులతో మాట్లాడారు.

రంజాన్ మాసం దైవత్వానికి ప్రతీక





రంజాన్ తోఫాను అందిస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సప్తగిరి సర్కిల్: రంజాన్ మాసం దైవత్వానికి ప్రతీక అని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. నగర శివారులోని ప్రశాంతి నగర్‌లో గరీబ్ కా దర్ద్ ఆధ్వర్యంలో నిర్వహించిన రంజాన్ తోఫా పంపిణీ, ఇఫ్తార్ విందు కార్యక్రమానికి నగర మేయర్ వసీం సలీం, మార్కెట్ యార్డు చైర్మన్ ఫయాజ్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ప్రత్యేక దువా కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రంజాన్ మాసంలో దాన. ధర్మాలకు ముస్లింలు ప్రాధాన్యత ఇస్తారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు మదన్‌మోహన్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, గరీబ్‌కా దర్ద్ ట్రస్ట్‌సభ్యులు జిలాన్, షెక్షావలి పాల్గొన్నారు.



నయనానందకరం బ్రహ్మ రథోత్సవం





సత్యనారాయణస్వామి వ్రతం నిర్వహిస్తున్న దృశ్యం, మడుగుతేరు ఊరేగిస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్: శ్రీరామ నవమి ఉత్సవాల్లో భాగంగా మొదటిరోడ్డు కాశీవిశ్వేశ్వర కోదండరామాలయంలో గురువారం బ్రహ్మరథోత్సవం నయనానందకరంగా జరిగింది. ఉదయం అర్చకులు నరసింహశాస్త్రి, హర్షశర్మ, కిషోర్ మడుగుతేరును ఊరేగించారు. సీతా సమేత కోదండరాముడికి అభిషేకాలు, అలంకార సేవలు జరిగాయి. సాయంత్రం పూలపల్లకీలో సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయుల ఉత్సవ విగ్రహాలతో బ్రహ్మరథోత్సవం జరిపించారు.

భక్తిశ్రద్ధలతో సత్యదేవుని వ్రతాలు : స్థానిక మూడోరోడ్డు షిర్డీసాయిబాబా మందిరం, శివకోటి తదితర చోట్ల పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తజనం స్వామివారి నామస్మరణతో మార్మోగించారు. ఉదయం నుంచే తరలివచ్చిన భక్తులు మధ్యాహ్నం వరకు బారులుతీరి వ్రతాలనాచరించారు. అనంతరం తీర్థప్రసాద వినియోగం, అన్నసంతర్పణలు జరిగాయి. స్థానిక అశోక్‌నగర్‌లోని రమా సమేత సత్యనారాయణస్వామి ఆలయంలో సామూహిక వ్రతాలు ఘనంగా జరిగాయి.

